సెప్టెంబరు 2012 సంచిక 5, సంపుటి 5

శ్రీ రామ చంద్ర మిషన్®

India ECHOES
ONE WORLD ONE HUMANITY




# చారిత్రాత్మక ప్రత్యేక ఒక్కరోజు భండారా

మనపాక్కం, చెన్నై – ఆగష్టు 15, 2012

ఆగష్టు 11, 2012 న మాస్టరుగారు, మిషన్ యొక్క అసాధారణ కార్యవర్గ సమావేశాన్ని, ఆగష్టు 15, 2012 న బాబూజీ మెమోరియల్ ఆశ్రమం, మనపాక్కం, చెన్నైలో ఏర్పాటు చేయాలని, సోదరులు కమలేష్ పటేల్‌ని ఆదేశించారు. ఆ మరుసటి రోజు సాయంకాలం మాస్టరుగారు ఆశ్రమ మేనేజరును పిలిచి, అదే రోజున ఒక్కరోజు ప్రత్యేక భండారాను కూడా జరపాలని నిశ్చయించినట్లుగా తన నిర్ణయాన్ని తెలియజేసారు. అభ్యాసీలందరికీ సహజ సందేశ్ ద్వారా పంపవలసిన ఉత్తరాన్ని మాస్టరుగారు చెప్పి వ్రాయించారు. అది అభ్యాసీల అసాధారణ సర్వసభ్య సమావేశం కాబోతోంది. మూడు సత్సంగాలు – ఉదయం 6.30 గం.లకు, 11.30 గం.లకు, సాయంకాలం 4.30 గం.లకు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.

జూలై 5 నుండి మాస్టరుగారు చాలా శారీరక రుగ్మతలకు గురుకావలసి వచ్చింది – యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వల్ల, ఇంటెస్టైన్లలో ఇన్ఫెక్షన్ వల్ల తీవ్రమైన వేదనకు గురయ్యి కూడా ఎప్పటిలాగే నిశ్శబ్దంగా భరించారు. ఆ సమయం మిషన్‌లోని అభ్యాసులకు కూడా ఆవేదనపూరితమైన సమయంగా ఉండింది. మామూలుగా ఆహారం తీసుకోలేకపోవడం వల్ల బరువు తగ్గిపోయి, తన జీవితంలోనే అతి ఎక్కువకాలంగా, కదలకుండా మంచానికే పరిమితమై ఉండవల్సి వచ్చింది. ఆయన



"మీ స్పందన, విస్పర్స్‌లో నా ప్రియతమ బాబుజీ మహారాజ్, హృదయాలు సత్యతత్త్వం వైపుకు తెరుచుకుంటున్నాయని, ప్రజలు ఆధ్యాత్మిక జీవనాన్ని మరింత ఎక్కువగా కోరుకుంటున్నారని, తమకు తాము మరింత ఎక్కువగా నిబద్ధులై ఉండటానికి సిద్ధంగా ఉన్నారని, తమను తాము మరింత మరింతగా సమర్పించుకోటానికి ఇష్టపడుతున్నారని, మరల మరల వ్రాస్తున్నది సత్యమే అనడానికి మీ అనూహ్యమైన స్పందన ఒక సంకేతం. ఇది చాలా మంచి శకునం."

15, ఆగష్టు 2012
మనపాక్కం, చెన్నై





ఈ సమయంలో భండారాకు ఇచ్చిన పిలుపు అందుకే, ప్రపంచంలోని అభ్యాసీలనందరినీ కూడా ఆశ్చర్యంలో ముంచేసింది. కానీ ఆయన హృదయం నుండి వచ్చిన పిలుపుకు కేవలం రెండు రోజుల్లోనే ఇరవై ఒక్క వేల మంది అభ్యాసులను మనపాక్కం తీసుకువచ్చింది.

ఒకరోజు ముందు, అంటే ఆగస్టు 11న, మాస్టరు చేయించుకున్న పి.ఇ.టి./సి.టి. స్కాన్లు స్పష్టంగాను, సమస్యల్లేకుండా ఉన్నట్లు చూపించడం, డాక్టర్లకి, అందరికి కూడా చాలా సంతోషాన్ని కలిగించింది. మాస్టరు జోకుచేస్తూ, ఈ స్కాన్లు నాకు రోగం లేదంటున్నాయి, మరి ఈ డాక్టర్లు నాకు ఎందుకు వైద్యంచేస్తున్నట్టో! అన్నారు. అక్కడ ఉన్నవారంతా మనసారా నవ్వారు.

భండారా వార్త బయటకు వెళ్ళిందే తడవుగా, మూడురోజుల సమయమే ఉన్నందున, ఏర్పాట్లన్నీ జోరందుకున్నాయి. తిరుప్పూరు భండారాలలో టెంట్లు వేసిన అనుభవజ్ఞుడైన, సమ్మకస్తుడైన ఫ్రాన్సిస్‌గారిని ఇన్ఫ్రాస్ట్రక్చరు సామానుతో రమ్మన్నారు, తిరుప్పూరు వాలంటీర్లు హుటాహుటిన వచ్చి, పదిపదహేనువేలమంది అభ్యాసీలు వస్తారని, వారికి వసతులు ఏర్పాట్లు చెయ్యడంలో నిమగ్నులయ్యారు. ఆశ్రమమంతా శిబిరాలతో నిండిపోయింది. ఆశ్రమంలో ఖాళీగ చదునుగా ఎక్కడ స్థలమున్నా శిబిరాలు ధ్యానానికిగాని, ఆశ్రయానికిగాని ఉపయోగపడేలా వేసారు. మెడిటేషనుహాలుకి ఇరువైపులా 25,000 చ.అడుగులలో నాలుగు టెంట్లు వేశారు. 30,000 చ.అడుగుల వైశాల్యంలో టెంట్లు అభ్యాసీలు ఉండటానికి వేశారు.

అందరికీ వసతి కల్పించటం పెద్ద సమస్య అయ్యింది. దగ్గరలో నివసించే అభ్యాసీలు తమ ఇళ్ళలో చాలామందికి వసతి కల్పించారు. అందరితో కలిసి పంచుకోవడంలో సోదరభావం కనిపించింది. ఒమేగాస్కూలులో 1500 మందికి, చర్చి పక్కనవున్న అన్ని వసతులుగల కల్యాణమండపంలో 900 మందికి ఆశ్రయం కల్పించారు. మొత్తంమీద ఏర్పాట్లన్నీ సవ్యంగా జరిగాయి.

ఈ సందర్భంగా ఆశ్రమాన్నంతా అలంకరించాలన్న, మాస్టరుకోరిక ననుసరించి ఆగస్టు 14 రాత్రి మెడిటేషనుహాలు, మాస్టరు కాటేజి, బాబూజిమండపం, రుచికేఫె, ఆశ్రమ ప్రవేశద్వారం మొదలైన అన్ని ప్రదేశాల్లో విద్యుద్దీపాలు పెట్టారు, పూలతో అలంకరించారు. ఆశ్రమం అంతా అలంకరించబడిందని, వెలిగిపోతున్నదని, వచ్చే అభ్యాసీలతో కళకళలాడుతున్నదన్న వార్త మాస్టరు గారికి అందగానే, చక్రాలకుర్చీలో కూర్చొని అదంతా చూసిరావాలని మాస్టరు అనుకోవటం, అందరు ఆశ్చర్యపడేట్టు చేసింది. ఆయన డాక్టర్లతో ముందు కాటేజి వరండావరకు తీసుకెళ్ళమన్నారు. బాబూజీ మండపంలో విద్యుద్దీపాల అలంకరణను చూసి, అక్కడకు తీసుకెళ్ళమన్నారు. అక్కడినుంచి మెడిటేషనుహాలుకి















కేవలం అలంకరణ చూడటానికి, తీసుకెళ్ళమన్నారు!మాస్టరు కొత్తగా కట్టిన ర్యాంపు ద్వారా మెడిటేషనుహాలు స్టేజిమీదకు పెళ్ళారు. అప్పుడు రాత్రి 8 గంటలయింది. అక్కడ పనిచేస్తున్న వాలంటీర్లందరికి సంభ్రమాశ్చర్యాలు కలిగాయి. మెడిటేషనుహాలుకప్పు నుండి స్థంభాల పై అంచువరకు పట్టు తెరలను రోమను అలంకరణ పద్ధతిలో ప్రేలాడదీసి పూలతో అలంకరించారు. మాస్టరు తిరిగి వస్తుండగా ఆయన ముఖంలో వెలుగు కనిపించింది.

అభ్యాసీలు ఆశ్రమంలోకి పెద్దసంఖ్యలో రావడం మొదలుపెట్టారు. ఖాళీ అనేది లేకుండా ఎక్కడ చూసినా అభ్యాసీలే. ఆ రాత్రంతా ఎవరికీ నిద్రలేదు. అంత కిటకిటలాడుతున్నా ఎక్కాడా రభసకాని, చిన్నగొడవకాని కానరాలేదు. పైగా ఒక క్రమపద్ధతి, నిశ్శబ్దం ఉండటం గమనార్హం. ఉదయం ధ్యానం సో.కమలేష్‌పటేల్ నిర్వహించారు. సత్సంగం తరువాత అభ్యాసీలు జనప్రవాహంలా బయటకు వస్తూండటం చూడదగ్గ దృశ్యం. నిశ్శబ్దం, క్రమశిక్షణ కానవచ్చాయి, ఏ ఒక్కరూ దానిని భంగపరచలేదు, ఎవ్వరూ కాటేజిపైపుకి పెళ్ళే ప్రయత్నం చెయ్యలేదు.

మాస్టరు 9.30కి మెడిటేషనుహాలుకి వస్తారని మైకులో చెప్పారు. ఈ మధుర ఘడియ కోసమే అందరు వేచివున్నారు. సుమారు ఉదయం 10.30 గం.లకు మాస్టరు చక్రాల కుర్చీలో, ఆక్సిజను సిలిండరు అమర్చిఉండగా హాలులోకి వచ్చారు. ఆయన అనారోగ్యం శరీరంమీద చాలా ప్రభావం చూపించింది, బాగాచిక్కిపోయారు, మాట్లాడటం కష్టంగావుంది, చిన్న శ్రమనుకూడ తట్టుకోలేకుండవున్నారు.



చాలా రోజులుగా ఆయన అనారోగ్యం గురించి ఆందోళనపడుతున్న అభ్యాసీల హృదయాలు ఆయన దర్శనంతో శాంతించాయి. వారి ముఖాలలో ఆనందం తాండవించింది. మాస్టరు ఆయన అనారోగ్యం గురించి, దాని ప్రభావం ఆయన శరీరంపై ఎలా వున్నదీ చెప్పారు. మిషను ప్రెసిడెంటుగా ఆయన రాజీనామాచేసి, ఆస్థానంలో సో.కమలేష్‌పటేల్‌ను నియమిస్తానన్నారు. అందుకు వర్కింగ్ కమిటీ అమోదాన్ని అడిగారు. వర్కింగ్ కమిటీ అలాకాక, మాస్టరు ప్రెసిడెంటుగా ఉంటూ సో.కమలేష్‌పటేల్‌ను వైస్‌ప్రెసిడెంటుగా నియమించమని సూచించింది. మాస్టరు సభలోనివారి ఉద్దేశాన్ని అడిగినప్పుడు, అందరూ తమ అంగీకారాన్ని కరతాళధ్వనులతో తెలిపారు. వైస్‌ప్రెసిడెంటు, ప్రెసిడెంటు యొక్క అధికారాలను, బాధ్యతలను, ప్రెసిడెంటు యొక్క సంరక్షణలోను, పర్యవేక్షణలోను వ్యవహరిస్తారని ప్రకటించారు.

తరువాత 15 నిముషాలసేపు సత్సంగం నిర్వహించి మాస్టరు కాటేజికి పెళ్ళారు. సాయంత్రం సత్సంగం సో.కమలేష్‌పటేల్ నిర్వహించారు. దానికి పూర్వం మిషను సెక్రెటరీ, ఎడిషనల్ సెక్రెటరీ, ఉదయం జరిగిన సంఘటనలనూ, వర్కింగ్ కమిటీ








చేసిన తీర్మానాలనూ వివరంగా తెలియజేసారు.సత్సంగం తరువాత సో. కమలేష్ పటేల్ మాట్లాడుతూ రెండు ముఖ్యమైన విషయాలను స్పష్టం చేసారు. మిషన్‌లో పని చేయటానికి ఎవరికీ హోదా ఉండవలసిన అవసరం లేదు. రెండవది "సఖ్యత-సోదరభావం" ఎంతో అవసరం.

వాటిని సోదరీ సోదరులందరూ ఎటువంటి పరిస్థితుల్లోనూ విడనాడకూడదని చెప్పారు. రెండు రోజుల స్వల్ప వ్యవధిలోనే 21,000 మంది అభ్యాసులు హాజరయ్యారని తెలుసుకుని మాస్టరుగారు చాలా, చాలా చాలా సంతోషించారని, "వాళ్ళందరూ నా వాళ్ళు" అని అన్నారనీ చెప్పారు.

సత్సంగం తరువాత అభ్యాసీలు తిరుగుప్రయాణానికి సిద్ధమయ్యారు. మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్‌ను నియంత్రించడం చాలా కష్టమయ్యింది. మాస్టరు గారు తనకు అనారోగ్యంగా ఉన్నప్పటికీ, అందరికోరిక మేరకు, రాజీనామా చేయడాన్ని ఉపసంహరించుకున్నందుకు, అందరి మనసులు తేలిక బడ్డాయి. ఈ నిర్ణయం ద్వారా కార్యనిర్వహణలో గల పెనుభారాన్ని, తన వారసునకు అప్పగించడం ద్వారా, తనపై భారం కొంత తొలగించుకోవడానికి వీలయ్యింది.



"స్మరణ ప్రియుడిని ప్రియురాలికి చేరువ చేస్తుంది. ఈ సామీప్యానికి హద్దు లేదు. ప్రేమ ఎంత ఎక్కువైతే "అతనికి" అంత చేరువ కావచ్చు. ఈ సంబంధం జన్మ-జన్మల నుండి వస్తున్నది. ఆయనకు దగ్గరమవడం అనేది ఇక మనపై ఆధార పడి ఉంది."

శ్రీ రామ చంద్రుని సంపూర్ణ రచనలు, సంపుటి – 1, పేజీ 207 నుండి గ్రహించబడింది

# మాస్టర్ రిపోర్ట్

గురువారం, జూన్ 21, 2012

మాస్టర్ గాయత్రిలో ఉండి తిరుప్పూరులో ఆయన పుట్టినరోజు వేడుకలు జరపడానికి నిర్ణయించారు. నిజంగా ఇది శుభవార్త. మాస్టరుగారు, బాబూజీ విస్పర్లలో ప్రతీ సంవత్సరం ఇలాంటి ఉత్సవాలు అందరూ కలిసి జరుపుకోవడం ఎంత ముఖ్యమో నొక్కి చెప్పారు. మాస్టర్ వీటిని చదివిన తరువాత వేడుకలు జరపాలనీ, అవి తిరుప్పూరులో జరపాలనీ నిర్ణయించారు. అభ్యాసీలు తమ కష్టార్జితాన్ని ఈ వేడుకల కోసం, ప్రయాణాల కోసం ఖర్చు చెసేస్తారన్నదే వారికి బాధ కలిగించేది. ఈ వేడుకలకు నిర్ణీత డొనేషన్ ఉండకూడదని, పూర్తిగా వాళ్ళ ఇష్ట ప్రకారం ఉండాలని ఆయన సూచించారు.

శుక్రవారం, జూన్ 22, 2012

మాస్టర్ ఆశ్రమానికి వచ్చి విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్ లోని మిగిలిన సెంటర్ల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన అభ్యాసీలను కలవడానికి డార్మ్-ఏ కి వెళ్ళారు. అది చాలా పెద్ద గుంపు అవడముతో డార్మిటరీ నిండిపోయింది. మాస్టరును కలవడానికి ప్రతి ఒక్కరికీ ఎంతో ఒత్తిడి అయ్యింది. మాస్టర్ సిట్టింగ్ యిచ్చి ఆ తరువాత ప్రసంగించారు. ఆయన ప్రధానంగా "మూఢ భక్తి" అనే విషయంపై ప్రసంగిస్తూ అది అసలైన సమస్య అనీ, ఎవరూ దాని ఉచ్చులో పడకూడదనీ అన్నారు. దానికి బదులుగా నిర్దేశించిన విధంగా సాధన చెయ్యాలనీ, సహజ మార్గం యొక్క ప్రయోజనాలను పొందేలా చూసుకుంటూ, నిజమైన అభివృద్ధి పొందడానికి ప్రాచీనమైన పూజా విధానాలను, ఆచారాల్ని, విడిచి పెట్టాలనీ చెప్పారు. మాస్టరు ఓపికగా అందరినీ దాటుకుంటూ తన కాటేజీకి వెళ్ళిపోయారు.

మాస్టర్ ఒక వయసు మళ్ళిన సోదరికి కానుకగా, ఒక చక్రాల కుర్చీ కొనేందుకు ఏర్పాటు చేసి, సాయంత్రం ఆశ్రమంలో వాళ్ళుండే చోటుకు వెళ్ళి దాన్ని బహుమతిగా అందజేసారు.అది ఎంతో మనోహరమైన క్షణం. మాస్టర్ తనకు బాగా తెలిసిన ఒక వృద్ధురాలి పై ఎంతో శ్రద్ధ, ప్రేమ చూపించడం అందరూ చూడగలిగారు. ఆ తరువాత మాస్టర్ గోల్ఫ్ కార్టులో వెళ్తూ ఎంతో మంది అభ్యాసీలను కలిసారు. ఆయన క్యాంటీన్





వద్ద ఆగినప్పుడు క్యాంటీనులో నుండి తెచ్చిన ఫలహారాలను కొన్ని తీసుకొని తన చుట్టు ఉన్నవారందరికీ కూడా పంచారు. ఆ తరువాత కాటేజీకి వెళ్లి పనిచేసుకున్నారు.

### శనివారం, జూన్ 23, 2012

ఉదయము సుమారు 15-20 మంది తిరుప్పూరు నుండి వచ్చిన అభ్యాసీలు అక్కడ ఉన్నారు. మాస్టరు వారిలో ఇద్దరితో ఆయన బెడ్రూమ్ లో మాట్లాడారు. ఆ తరువాత మాస్టరు అందరినీ కలిసి వాళ్లని మళ్ళీ బ్రేక్ ఫాస్ట్ తరువాత కలుస్తానని చెప్పి అక్కడ ఉన్న వారందరికీ ప్రసాదం పంచిపెట్టారు. బ్రేక్ ఫాస్ట్ తరువాత మాస్టర్ బయట హాలులోకి వచ్చారు. అభ్యాసీలందరూ ఆయన చుట్టు కూర్చొన్నారు. మాస్టర్, "నన్ను ప్రశ్నలడగండి", అన్నారు. ఇలా మరోసారి అన్నారు . దీని వల్ల రాబోయే వేడుకలకు సంబంధించి ఉన్న ప్రశ్నలు, సందేహాలు తీరేలా చేసారు.

ఒక అభ్యాసి మాస్టరుతో "ఏ పనైనా వచ్చినప్పుడు, నాకు ఉద్వేగం వచ్చి నేను ప్రశాంతత కోల్పోతూంటాను" అని చెప్పాడు. మాస్టర్ దానికి జవాబిస్తూ, నీకు ఎప్పుడైనా ఒక నిర్ణయం తీసుకోవలసి వచ్చినప్పుడు, కొంచెం వెనక్కి తగ్గి, కొన్నిసార్లు గట్టిగా ఊపిరి పీల్చడం లేదా పైకి ఆకాశంలోకి చూసి, ఆ తరువాత నిర్ణయం తీసుకో. నిదానం నేర్చుకోవాలని చెబుతూ ఎలా అని ఊపిరి తీసుకోవాలో, పైకి ఎలా చూడాలో ఆయనే స్వయంగా చేసి చూపించారు. తరువాత ఆయన "పని ఎంతో వ్యామోహపరచే విధంగా ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని అన్నారు" .

### ఆదివారం, జూన్ 24, 2012

ఉదయం సత్సంగములో మాస్టరు, సోదరులు కమలేష్ ని ప్రక్కన కూర్చోమన్నారు. ఆ సత్సంగం సుమారు గంటసేపు జరిగింది. సత్సంగం అయిన తరువాత సోదరులు కమలేష్ గారికి వంట్లో కొంచెం నలతగా ఉండింది. దానితో ఒక వారంపైగా వైరల్ ఇన్ఫెక్షన్తో బాధ పడ్డారు.

### జూన్ 25-29, 2012

ఈ వారంలో అధిక భాగం మాస్టరు నలతగా ఉన్నారు. ఆయన ఏ అభ్యాసీలను కలవకుండా ఎక్కువగా విశ్రాంతి తీసుకున్నారు.

శుక్రవారం సాయంకాలం భోజనం తరువాత మాస్టరు ఒంటరిగా కూర్చొని శోభ పాడిన "మారో ప్రణామ్..." అనేపాటను వింటున్నారు. మాస్టర్ ఆ పాటలో లీనమైపోయారు. ఆయన ఎంతో ఏకాగ్రతతో వినడం, అక్కడ నిశ్శబ్దంగా కూర్చొని ఆ పాట వింటున్న వారందరికీ ఒక గొప్ప అనుభూతి.

### ఆదివారం, జూలై 1, 2012

ఉదయం సత్సంగం నిర్వహించడానికి మాస్టరు ముందుగానే తయారైపోయారు సత్సంగ్ తరువాత ఆయన బ్రేక్ ఫాస్ట్ తీసుకొని సోదరుడు ఆదిత్య, ఆతని తల్లి సుజాత లతో చాలా సేపు చర్చించారు. ఆదిత్య మాస్టర్గారి సోదరుని మనవడు. వాళ్ళు వారి కుటుంబములోని ఒక వివాహానికి హాజరు కావడానికి ఇండియా వచ్చి, మాస్టరును కలవడానికి వచ్చారు. మాస్టరు ఆదిత్య మీద ప్రత్యేకమైన దృష్టిని పెట్టడం కనిపించింది.

మాస్టర్ ఉదయం సత్సంగమ్ గురించి మాట్లాడుతున్నారు. ఒక అభ్యాసి గంటా అయిదు నిమిషాలయ్యిందన్నప్పుడు మాస్టర్ అతన్ని సరిదిద్దుతూ సరిగ్గా చెప్పాలంటే గంటా 7 నిమిషాలయ్యిందని అన్నారు. అది అత్యద్భుతమైన సిట్టింగని మాస్టర్ అన్నారు.ఎక్కడో వేరే నక్షత్ర మండలంలో, ఒక చీకటి గుహలోకి లాగబడినట్లు అనిపించిందని మాస్టర్ అన్నారు.

చర్చ తరువాత మాస్టరు హోసూరు నుండి వచ్చిన అభ్యాసీలను కలిసి రెసిడెన్షియల్ కాలనీ కోసం వారికి భూమి పత్రాలను పంచిపెట్టారు. దాదాపు అక్కడ అరపై మంది అభ్యాసీలున్నారు. ఇది మాస్టర్కు అలసట కలిగించింది. దీని తరువాత విశ్రాంతి తీసుకోవడానికి వెళ్ళి సాయంత్రం మరల 7 గంటల తరువాతే లేచారు. తయారైన వెంటనే కోల్కొత్తా నుండి అప్పుడే వచ్చిన పెద్ద గ్రూపు అభ్యాసీలను కలిసారు. సమావేశం ఆయన పడకగదిలోనే పూర్తిగా నిశ్శబ్దంగా అయ్యింది. ఎవరూ ఏమీ మాట్లాడలేదు కాని ప్రతీ ఒక్కరూ కూడా మాస్టర్ ప్రేమను ఆ నిశ్శబ్దకలయికలో అనుభూతి చెందారు.



మాస్టరు టీ.వీ. లో ఒక ఆశ్రమానికి సంబంధించిన నిర్మాణం గురించిన ప్రదర్శన చూసి, తన ఆఫీసు రూములోనికి భోజనం తీసుకొని ఆ తరువాత టీ.వీ.లో ఒక అభ్యాసి యొక్క నృత్య అరంగేట్రంను తిలకించారు.

జూలై 3 న గురుపూర్ణిమ. ఈ పర్వదినాన ఉదయం 9 గం.లకు ముందే చాలా మంది మాస్టర్ ఆశీర్వాదాల కోసం కాటేజీకి వచ్చి చేరుకున్నారు. మాస్టరు ఓపికగా అందరినీ కలిసి, వారిని ఆశీర్వదించారు. ఆయన "నేను నా మాస్టర్ దగ్గరకి వెళ్ళినప్పుడు నాకు గురు పూర్ణిమ గురించి తెలియదు. నాకు నలభై సంవత్సరాలు అప్పటికి. బాబూజీ, నువ్వు నలభై ఇంతలుగా ఎదుగుతావని ఆశిర్వదించారు. నేనూ మిమ్మల్నందరినీ అలాగే ఆశీర్వదిస్తున్నాను." అన్నారు.

ఉదయం ఒక గంట సత్సంగ్ తరువాత మాస్టర్ తొమ్మిది వివాహాలను నిర్వహించి, కొన్ని భజనలు విని, తన గదికి తిరిగి వచ్చారు. అజీదరూ మాస్టర్‌ను కలుసుకోవాలనుకోవడం వల్ల, ఈ రోజున చాలా వత్తిడిగా ఉంది. మాస్టర్ అలసిపోయి ఉండటం వల్ల విశ్రాంతి తీసుకోవడం కోసం వెళ్ళిపోయారు.

ఆదివారం, జూలై 8, 2012

మాస్టరు చాలా వరకు ఈ వారం అడపా-దడపా అనారోగ్యంగా ఉంటూనే ఉన్నారు. ఆయన 9 న "గాయత్రి" కి వెళ్ళి వారాంతానికి ఆశ్రమానికి తిరిగి రావాలని ప్రణాళిక వేసుకున్నారు.

"గాయత్రి"లో మాస్టరు ఉల్లాసంగా ఉన్నారు. కాని ఆయన ఆరోగ్యం ప్రతీ రోజూ బాగుండటం-బాగలేకపోవడము మధ్య ఊగిసలాడుతూనే ఉంది. ఇలా అకస్మాత్తుగా ఆయన ఆరోగ్యంలో వస్తున్న మార్పులు చూడటానికి చాలా విచారంగా ఉంది. ముందు రోజు రాత్రి, ఆరోగ్యం బాగుండకపోవడం వల్ల తొందరగా నిద్రపోయారు. ఉదయం ఆయన నమ్మశక్యం కానంత సంతోషంగా ఉన్నారు. ఆయన తిరుప్పూరులోని ఉత్సవాల కమిటీకి అక్కడ అభివృద్ధి పనులకు సంబంధించిన ఒక సందేశము పంపించారు. మాస్టరు "అక్కడ పనులు వేగవంతంగా అభివృద్ధి చెందడమ్లో ఆశ్చర్యం లేదు. ప్రేమతో చేస్తే ప్రకృతి అంతా సహకరిస్తుంది. నాకు ఎప్పుడూ ఒక తల్లి తొమ్మిది నెలలు మోసి, ఎంతో కష్టంతో, భౌతికమైన బాధతో పుట్టబోయే బిడ్డ భవిష్యత్తు బంగారం లాంటి ఆశలతో రాబోయే భవిష్యత్తుకు తన ప్రేమ మీద మాత్రమే ఆధారపడటం గుర్తుకు వస్తుంది. అటువంటి ప్రేమ అభ్యాసీలందరినీ ఆశీర్వదిస్తుందని నేను ప్రార్థిస్తున్నాను." అప్పుడు మాస్టరు తల్లి, అనే భావాన్ని వివరించి దానినే ఆయన "జీవన వృక్షం" అని అంటానని అన్నారు. ఆయన శ్రమపడి చెట్టు యొక్క చిత్రాన్ని గీసి ఈ సందేశాన్ని తెలియపరచారు.

మాస్టర్ శనివారం, జూలై 14 న తిరిగి ఆశ్రమానికి తిరిగి వచ్చారు. ఆయన ఆరోగ్యం బాగోలేదు. జూలై 15 న ఆయన చాలా అనారోగ్యంతో ఉండటం వల్ల తన పుట్టినరోజు వేడుకలకు తిరుప్పూరు వెళ్ళడాన్ని రద్దు చేసుకోవలసి వచ్చింది.జూలై 16 న మాస్టరు క్రొత్త మీడియా రూం ను ప్రారంభించాలనుకున్నారు. ఆయన ఆరోగ్యం బాగోలేకపోవడం మూలాన, సోదరులు కమలేష్ పటేల్ గారు ప్రారంభించారు. మీడియా రూం ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో నిర్మించబడింది. ఇది చిన్న భాగాలుగా విభజించబడి, ఐ.టి. సర్వర్ విభాగంతో, ఆడియో రికార్డింగులు జరిగేందుకు వీలుగా 100% సౌండ్ ప్రూఫ్ కలిగి ఉంది.

మాస్టరు అనారోగ్యం మూడు వారాల పాటు కొనసాగింది. కానీ ఇప్పుడు నెమ్మదిగా కోలుకుంటున్నారు. జూలై నెలాఖరుకు ఆశ్రమం మూసేసి ఉంది. మాస్టరు పుట్టినరోజు వేడుకల తరువాత మనపాక్కానికి రావాలనుకున్న చాలా మంది అభ్యాసీలను వేరే ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. మాస్టర్‌గారికి వైద్యం చేసే డాక్టర్లు నిర్ణీత కాలంలో ఇచ్చే రిపోర్టులు ఆయన ఆరోగ్యం నెమ్మదిగా ఎలా కోలుకుంటున్నదో అన్న సమాచారం ఎప్పటికప్పుడు అభ్యాసీలకు తెలిసేలా ఉన్నాయి. ప్రియమైన మాస్టర్‌గారు త్వరగా కోలుకోవాలని, ఆయన దీర్ఘాయురారోగ్యాల గురించి ప్రార్థించాలని సోదరీ సోదరులందరినీ కోరుతున్నాం.







# నూతన ప్రచురణలు

తిరుపూర్ లో మాస్టర్ గారి 86 వ జన్మదిన వేడుకల సందర్భంగా ఇరవై పుస్తకాలు , ఎనిమిది ఆడియో వీడియో లను విడుదల చేయడం జరిగింది. గ్లాస్ , కాన్వాస్ , అలానే వెండి తీగల అల్లికల తో తయారుచేసిన ప్రత్యేకమైన ఫోటోగ్రాఫ్ సెట్లను కూడా విడుదల చేసారు. ముందుగా ఆర్డర్ చేసే పద్ధతిపై వీటి బుకింగ్స్ ను అందరికీ అందుబాటులో ఉంచడం జరిగింది. తీసుకోదలచిన అభ్యాసీలు july24.photos@gmail.com వద్ద సంప్రదించగలరు. ఫోటో గ్యాలరీలో వివిధరకాలైన వందలాది ఫోటోలు వివిధ ధరలలో కూడా లభ్యమవుతున్నాయి.

## నూతన ఆడియో వీడియో ప్రచురణలు

విసర్స్ ఫ్రెంచ్ MP3





హి హుక్కా & ఐ ఇంగ్లీష్ – డి వి డి




సహజమార్గ్ మియాండరింగ్స్ ఇంగ్లీష్ డి వి డి




మాస్టర్స్ టాక్స్ టు ప్రిసెప్టర్స్ – vol . 1 & vol . 2 – ఇంగ్లీష్ M P 3.





మాస్టర్స్ టాక్స్ ఇన్ చెన్నై అన్డ్ కోయంబత్తూర్ – తమిళ్ డి వి డి




ది ఎటర్నల్ పవర్ ఆఫ్ లవ్ – vol . 1 – ఇంగ్లీష్ డి వి డి




మాస్టర్స్ చాయిస్ vol.4 MP3





ఇన్నర్ రిఫ్లెక్షన్స్ vol.II ఇంగ్లీష్ M P 3 .





## క్రొత్త పుస్తకాలు

హి, ది హుక్కా అండ్ ఐ ఇంగ్లీష్





కామెంటరీ ఆన్ టెన్ మ్యాగ్జిమ్స్ ఆఫ్ సహజ్మార్గ్





అభ్యాసీ డైరీ




ప్రిఫెక్ట్ డైరెక్టరి




కామిక్ బుక్ – టిమోతీ





మెసేజెస్ యూనివర్సల్ II




తమిళం
తెలుగు
మరాఠి
గుజరాతి
కన్నడ
మళయాళం

ది ప్రిన్సిపల్స్ ఆఫ్ సహజ్మార్గ్ Vol 15




ది పర్స్యూట్ ఆఫ్ ది ఇన్నర్ వే



# మాస్టర్ గారి 86 వ జన్మదిన వేడుకలు

అస్సాం – డిబ్రూగర్హ్ అభ్యాసీలు ఈ ఉత్సవాన్ని అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు. ఒక చిన్న పిల్లవాడు "హ్యాపీ బర్త్ డ" అని పాడగా ఒక సోదరి భజనలను ఆలాపించింది. మాస్టర్ గారి లఘు నిడివి గల రెండు ప్రసంగాల వి సి డి ప్రదర్శన అనంతరం బ్రేక్ఫాస్ట్, ప్రసాదం అందరూ తీసుకున్న తరవాత ఈ సమావేశం ముగిసింది.

అలహాబాద్ – సత్సంగం తదుపరి పిల్లల ఒక నృత్యప్రదర్శన, మాస్టర్ గారికి ఇష్టమైన భజనలను సోదరీలు ఆలాపించడం, యువత హ్యాపీ బర్త్ డే పాటను పాడడం ఇవన్నీ ఈ సమావేశానికి ప్రాముఖ్యమైనవిగా చెప్పవచ్చును. దాదాపు 600 మంది అభ్యాసీలు మాస్టర్ గారికి జన్మదిన శుభాకాంక్షలను తెలుపుతూ కలిసి కట్టుగా పాటను పాడారు. ఈ సందర్భంగా వేప మొక్కలను ధ్యానమందిరం చుట్టురా అభ్యాసీలు నాటారు. ఒక ముఖాముఖి కార్యక్రమాన్ని సోదరి నిషా బృందం వారు నిర్వహించగా సాయంకాలం సత్సంగంతో ఈ కార్యక్రమం ముగిసింది.

లక్నో – దాదాపు 200 మంది అభ్యాసీలు ఈ మూడు రోజుల ఉత్సవంలో పాల్గొన్నారు. జూలై 23 ఉదయం సత్సంగం తరవాత ఆలోచనను కలిగించే ప్రసంగాలు, అభ్యాసీలు తమ అనుభవాలు అందరితో పంచుకోడం జరిగాయి. 24 న భారీగా వర్షం కురుస్తున్నప్పటికీ 300 మంది అభ్యాసీలు ఆశ్రమానికి చేరుకున్నారు. ఉదయం ధ్యానం తరవాత పిల్లల ప్రదర్శనలు అభ్యాసీల హృదయాలను కదలించాయి. అప్పుడు జరిగిన ముఖాముఖి కార్యక్రమం అందరినీ సమ్మోహపరచింది.

పంజాబ్ మరియు హర్యానా – పంజాబ్ ,హర్యానా అభ్యాసీలు మాస్టర్ గారి జన్మదినాన్ని తమ తమ సెంటర్లలో జరుపుకున్నారు. సోనెపట్ లో మూడు రోజుల ఉత్సవానికి సుమారు వంద మంది హాజరయ్యారు. సత్సంగానికి అదనంగా జత చేరుస్తూ మాస్టర్ గారి వీడియో ను, లాలాజీ మహరాజ్ జీవితం పై గల డి వి డి ను ప్రదర్శించారు. పాటియాలా లో పిల్లలకు డ్రాయింగ్, రైటింగ్ పోటీలు నిర్వహించి, మూడు రోజులూ మూడు సత్సంగాలను నిర్వహించారు. చండీఘడ్ లో ఈ ఉత్సవానికి దాదాపు 55 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. సాయంకాలం మాస్టర్ గారి ఆరోగ్యపరిస్థితి మెరుగుపడినదన్న వార్త అభ్యాసీలలో ఆనందాన్ని కలగచేసింది.

కోల్కత్తా అశ్రమం – సుమారు 300 మంది అభ్యాసీలు కోల్కత్తా నుండి, జార్ఖండ్, బందేల్, షాంతిపూర్ మొదలైన శాటిలైట్ సెంటర్ల నుండి ఏభై మంది అభ్యాసీలు జూలై 23, 24, 25 తేదీలలో జరిగిన మాస్టర్ గారి జన్మదినవేడుకలకు హాజరయ్యారు. 24 న రవీంద్రును సంగీతం, భజనలు, మాస్టర్ గారి పర్యటన డి వి డి, సీనియర్ల అనుభవాలు, సాధన ప్రాముఖ్యత పై ప్రసంగాలు, భండారాలకు తప్పక హాజరవ్వవలసిన ప్రాధాన్యత అంశాలు ఉన్నాయి. ప్రసంగాల తదుపరి సహజమార్గ పద్ధతి లోని అంశాలపై ఒక ఇంటరేక్టివ్ సెషన్ జరిగింది.మధ్యాన్న భోజనం తరవాత మాస్టర్ గారి ప్రసంగపు ఇంగ్లీష్ అలానే హిందీ బాషల డి వి డి ప్రదర్శనతో సమావేశం కొనసాగింది. 'డౌన్ మెమొరీ లేన్' పై ఒక ప్రజంటేషన్ అందరినీ ప్రియతముని మధుర స్మృతిలోనికి విలీనం అయ్యేటట్లు చేసింది.

రాజస్థాన్

జైపూర్: మూడు రోజులూ ఉదయం, సాయంకాలం 7.30, 5.00 కు సత్సంగాలను నిర్వహించడం జరిగింది. అభ్యాసీలు, పిల్లలు సుమారు 280, 65 మంది హాజరయ్యారు. 24 ఉదయం పిల్లలు ఒక పాటను పాడి, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. సోదరుడు. తరుణ్,అనిల్, సోదరి. అంజలి లు సహజమార్గపు వివిధ అంశాలపై మాట్లాడారు. 25 సత్సంగం తరవాత సోదరి. రమా కొచ్చర్ బాబూజీ మహరాజ్ ను స్తుతిస్తూ ఒక భక్తి గీతాన్ని ఆలపించారు.

ఉదయపూర్: ఉదయం సత్సంగం తరవాత మాస్టర్ గారి బయోగ్రఫీ ని చదివి వినిపించారు. తరవాత ప్రభావంతమైన సహజమార్గ పద్ధతి గురించి చర్చించారు. గ్రూప్ చర్చలు జరిగిన తరవాత సోదరిలు భజనలను ఆలపించారు. పిల్లలు వేరు వేరు పద్యాలను పాడగా, అభ్యాసీలు ఆధ్యాత్మికతతో కూడిన ఒక ఆటను ఆడారు తరవాత పిక్ అండ్ టాక్ అంశాలు అందరికీ ఇవ్వబడ్డాయి.

జోధ్పూర్: మూడురోజుల ఉత్సవానికి 275 మంది అభ్యాసీలు హాజరయ్యారు. అభ్యాసీలు భజలనను ఆలపించి వాలంటరీ వర్క్ ను చేపట్టారు. ఆధ్యాత్మికతలో ప్రతీ రుగ్మతకు సాధనే ఔషదమంటు అభ్యాసీలు సహజమార్గంలో చేరిన తరవాత తమకు కలిగిన అనుభవాలను అందరితో పంచుకున్నారు. అందరూ మాస్టర్ గారి ఆరోగ్యం కోసం ప్రార్ధనలు చేసారు.

అజ్మీర్ : నలభై ఎనిమిది అభ్యాసీలు ఉదయం 7.30 కు జరిగిన సత్సంగానికి హాజరయ్యారు. మాస్టర్ గారి ప్రసంగపు వీడియోలు, విస్పర్స్ ప్రత్యేక సందేశం పఠన, మాస్టర్ గారి ప్రసంగంలోని కొన్ని అంశాలను చదివి వినిపించడం కార్యక్రమంలోని భాగాలు. అభ్యాసీలు అలానే పిల్లలు భజనలు, పద్యాలు పాడారు. చారీజీ మహరాజ్ జీవితం పై జరిగిన ఒక క్విజ్ ఆ రోజు అందరి మానసిక స్ధితిని మార్చివేసింది. సోదరుడు. పి. కె. అరోరా భండారాలకు హాజరవ్వాలసిన ఆవశ్యకతను వివరించారు. ఉదయం 11 గంటలకు సత్సంగం తరవాత ఒక వీడియో ప్రదర్శన జరిగాయి. సాయంకాలం సత్సంగం సోదరుడు. అరోరా ఇంట జరిగింది.

అల్వార్ : అల్వార్ యోగాశ్రం నందు జూలై 23 – 25 తేదీలలో దాదాపు 160 మంది అలార్ సమీప సెంటర్లైన రాజ్గర్, కైర్థాల్, కట్పుత్లి, బండికుయ్, మాహ్వ, పిల్వా నుండి అభ్యాసీలు హాజరయ్యారు. నిస్వార్ధపూరితమైన ప్రేమ, సేవల వంటి సౌశీల్యతభావనలోని అనేకమైన అంశాలను ఉదాహరణగా చూపుతున్న మాస్టర్ గారి జీవితాన్ని అభ్యాసీలందరూ గుర్తు చేసుకున్నారు.

శ్రీ గంగానగర్: సోదరుడు పి. కె. మిధా ఇంట సుమారు 130 మంది అభ్యాసీలు ముప్ఫై మంది పిల్లలు ఈ సంధర్భంగా కలుసుకున్నారు. ఉదయం సత్సంగం తరవాత మాస్టర్ జీవితాన్ని తెలుపుతున్న బుక్ రీడింగ్ జరిగాయి. "గురుపూర్ణిమ" పై ఒక వీడియో ప్రదర్శన, ఒక పద్యపఠన జరిగాయి. సాయంకాలం పిల్లలు పాటలను పద్యాలను పాడి వినిపించారు.

భిల్వారా: ఉదయం 7.30 లకు జరిగిన సత్సంగం తరవాత మాస్టర్స్ చాయిస్ నుండి కొన్ని భజనలను వినిపించారు. కొన్ని పద్యాలు, భజనలు అభ్యాసీలు వారి పిల్లలు ఆలపించారు. "సత్యకాఉదయ్" పుస్తకం నుండి కొన్నింటిని చదివి వినిపించారు. కార్యక్రమం చివరగా "ఇన్సాన్ బనో" అనే సి డి ప్రదర్శన జరిగింది. ఉదయం జరిగిన సత్సంగానికి ఏభై మంది అభ్యాసీలు, సాయంకాలం సత్సంగానికి ఇరవైఒక్క మంది హాజరయ్యారు.

## మంచి మాటను నలుగురికీ తెలియజేయటం..



### అధ్యాపకులకు ప్రేరణనిస్తూ, కాషిపూర్, ఉత్తరాఖండ్

ఒక ఫుల్ డే రోజున అభ్యాసీలను మూడు బృందాలు గా విభజించి సాధన చేపట్టతలచినవారు సామాన్యంగా అడిగే ప్రశ్నలను గుర్తించమని అడిగారు. ఇద్దరు అభ్యాసీలు ఎదురెదురుగా కూర్చొని, ఒకరు కొత్తవారిలాగ ప్రశ్నలడగటం రెండవవారు సమాధానం చెప్పటంవంటి సదస్సును నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎన్నో ప్రశ్నలు బయల్పడగా కొత్తగా సాధన చేపట్టిన అభ్యాసీలకు చెప్పడానికి సాధన లోని ప్రాధమికాంశాలను తెలుసుకోవలసిన ప్రాముఖ్యత అందరిలో కలిగింది.

తదుపరి ఒక స్కూల్ ను నడుపుతున్న ఒక సోదరుడు ఉపాధ్యాయుల బృందానికి ప్రేరణను కలగచేస్తూ ఆగస్ట్ 7 న ఒక చిన్న సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సహజమార్గాన్ని గురించి వారికి ముందుగానే కొంత పరిచయాన్ని కరపత్రాలతో కలిగించారు. వ్యక్తిగత లక్ష్యాలు, మానవజీవితవాస్తవ లక్ష్యం గురించి అవగాహన, వాటిమధ్యనున్న తేడాను, వారికి వివరించారు. తరువాత మతం నుండి ఆధ్యాత్మికతకు ఎదగడాన్ని వివరించి సాధనను అవగాహన చేసుకోవడంతో ఈ సదస్సు ముగిసింది. ఈ ప్రసంగాన్ని చక్కగా స్వీకరించిన ఉపాధ్యాయులందరూ ఈ అంశాలను , వివరణలను తాము ముందెన్నడూ వినలేదని చెప్పడం జరిగింది.

భారీ ఎత్తున ఒపెన్ హౌస్లతో పోల్చి చూస్తే చిన్నచిన్న బృందాలకు ఏర్పాటు చేసిన సమావేశాలలో అందరూ సౌకర్యవంతంగా పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిసింది. సుమారు పదిహేను మంది టీచర్లు పాల్గొన్న, ఒక గంటన్నర సేపు సమయంలో జరిగిన ఈ సమావేశం ప్రశ్నోత్తరాలతో ముగిసింది.

### పోలీస్ ఆఫీసర్ల సదస్సు , మైసూర్

ఆగస్ట్ 16, 2012 న పోలీస్ డిపార్ట్మెంట్ లో డిప్యూటీ సూపర్నిండెంట్ ఆఫ్ పోలీస్ పదవికి సేరుగా ఎన్నికైన ముప్ఫై తొమ్మిది మందిని అలానే పంతొమ్మిది మంది సబ్ ఇన్స్పెక్టర్లను ఉద్దేశించి మాట్లాడడానికి మిషన్ జాయింట్ సెక్రటరీ ఏ. పి. దొరై గారిని కర్ణాటక మైసూర్ లోని పోలీస్ అకాడమీకి ఆహ్వానించారు. I P S ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మరియు డైరెక్టర్ ఆఫ్ అకాడమీ శ్రీ. అమర్ కుమార్ పాండే వక్తను పరిచయం చేస్తూ కర్ణాటక లోని పోలీస్ ఆఫీసర్గా దొరైగారు ఆదర్శవ్యక్తిగా రాష్ట్రంలో 1996 – 97 మధ్య కాలంలో D G P గా పని చేస్తూ ఆయన సాధించినవాటిని గురించి తెలిపారు.

సోదరులు దొరై ,"పోలీస్ ధికారులకు – సౌశీల్యం నిర్మాణం, వ్యక్తిత్వ వికాసం" అంశం పై మాట్లాడారు. ఆయన మాస్టర్ గారి బోధనలను విరివిగా ఉదహరిస్తూ, మన జీవితాలలో కర్మ పాత్రను గురించి మాట్లాడుతూ మన ఆలోచనలకు చర్యలకు పర్యవసానాలకు మనమే బాధ్యుల మంటూ స్పష్టంగా మాట్లాడారు. పోలీస్ వ్యవస్థలో తన విధి నిర్వహణాకాలంలో తన స్వీయ అనుభవాలు, పరిశీలనల నుండి ఈ సిద్ధాంతాన్ని విశదీకరించి తెలిపారు. వ్యక్తి తన విధులను నిర్భీతితో, పక్షపాతం లేకుండా అంతరాత్మ పట్ల ఏకాగ్రతతో తన విధులను నిర్వర్తించాలనే ఆయన పిలుపు అక్కడున్నవారందరిలో ప్రగాఢ ముద్రను వేసింది.

జీసస్ క్రైస్ట్ బోధనలను, భగవద్గీత నుండి బోధనలను తెలుపుతున్న ప్రసంగాన్ని, శిక్షణలోనున్న వారు చక్కగా స్వీకరించి, ప్రోత్సాహాన్ని పొంది వక్తతో సేరుగా మాట్లాడి తమ అభిప్రాయాలను,ప్రశ్నలను సూటిగా అడిగే ధైర్యం చేయగలిగారు. ఈ సదస్సు కొనసాగిన తొంభై నిమిషాల పాటు మాస్టర్ గారి సన్నిధిని, ప్రేరణను అందరు అనుభూతి చెందారు.

### విద్యార్థులు మరియు యువత, కోల్కత్తా

ఆగస్ట్ 15 వ తేదీన కోల్కత్తా ఆశ్రమంలో హెరిటేజ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి నుండి వచ్చిన ఉత్సాహభరితులైన ఆధ్యాతికాభిలాషకుల బృందానికి ఒక ఓపెన్హౌస్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రారంభోపన్యాసం తరవాత సహజమార్గ ప్రాధమిక ఆదేశాలపై కోల్కత్తా సెంటర్ ఇన్ చార్జ్ సోదరులు మిసాల్ మెహతా విస్తృతంగా ఒక ప్రజంటేషన్ ను ఇచ్చారు. ఆయన తన చర్చలను వ్యక్తి ' సాంఘిక – ఆర్ధిక వ్యవస్థ అనే బుడగను' తనదైన వాస్తవ ప్రపంచమని ఊహించుకుని తద్వారా ప్రాకృతమైన సృష్టి కి దూరం అవడాన్ని గురించి ప్రారంభించారు. తరవాత ఆయన యోగ, ధ్యాన విషయాలను తీసుకుని ఎన్నో ఉదాహరణలతో వాటి అంశాలను వివరించారు.

దీన్ననుసరిస్తూ నలుగురు యువ అభ్యాసీ ఇంజనీర్లు మిషన్ లో తాము చేరడానికి గల కారణాలను , సాధన చేపట్టిన తరవాత తమకు ఎదురైన అనుభవాలను అందరితో పంచుకోవలసినదిగా వారిని కోరడమైనది. అనంతరం ఒక లఘు ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ఈ సదస్సు ముగిసింది. అక్కడకు వచ్చిన సుమారు డెబ్బై మందికి సహజమార్గ పరిచయ పత్రాలను అందచేయడం జరిగింది. వారిలో ముప్ఫై మంది హెరిటేజ్ కు చెందిన విద్యార్థులు కాగా మిగతావారిలో సాధన చేపట్టతలచిన వారు, అభ్యాసీలు ఉన్నారు. దీనిపై వారి అభిప్రాయాలు అనుకూలంగా ఉండడమే కాకుండా వారిలో కొందరు సిట్టింగ్స్ తీసుకోడానికి ఉత్సాహాన్ని చూపారు.



## ఓపెన్ హౌస్ – తిరుప్పూర్

ఒక సర్క్యులర్ ను ముందుగా అందరికీ అందచేసినందున ఆగస్ట్ 12 న హాజరైన డెబ్బైఐదు మంది అతిధులకు చెట్టిపాలయం యోగాశ్రమం తిరుప్పూర్ నందు వాలంటీర్ల బృందం స్వాగతం పలికింది. CIC సోదరులు రవి సుబ్బియన్ అతిధులను ఆహ్వానిస్తూ సాధనను ప్రారంభించడానికి కల ఆవశ్యకతను వివరించారు. కొందరు వాలంటిర్లు మిషన్లోకి తాము అడుగు పెట్టడానికి దారి తీసిన పరిస్థితులను, సాధనలో తాము పొందిన లబ్ధిని అందరితో పంచుకున్నారు.

ఏభై మంది ఆహ్వానితులు అదే రోజున సిట్టింగ్స్ తీసుకోగా సాయంకాలం నాలుగింటి వరకూ అందరి సిట్టింగ్స్ కొనసాగాయి. మాస్టర్ గారి కృప కారణంగానే ఇటువంటి అనుకూల స్పందన వచ్చిందని ప్రతీ ఒక్కరూ భావించారు.

## యువకుల కార్యక్రమం, మైసూర్

ఆగస్ట్ 12, 2012 , యు.ఎన్. అంతర్జాతీయ యువదినోత్సవం సంధర్భంగా బెంగళూరు నుండి సుమారు ముప్పై మంది అభ్యాసీలు ముందు రోజు సాయంకాలం మైసూర్ ఆశ్రమానికి బయలుదేరారు. ప్రయాణ సమయంలో ఒకరినొకరు తెలుసుకోడానికి వారికి అవకాశం లభించింది. రాత్రి భోజనసమయంలో అప్పుడే తాము కలుసుకున్న వారిఎవరైనా ఒకరిని పరిచయం చేయవలసినదిగా ప్రతీ ఒక్కరినీ కోరారు, , విశ్వప్రార్థన చేసిన తరవాత 'కింగ్స్ స్పీచ్' చలన చిత్రప్రదర్శన జరిగింది.

మరునాడు వ్యక్తిగత ధ్యానం తరవాత ఆశ్రమంలో క్రికెట్, నడకకు, అలానే కొన్ని ఆటలకు సమయాన్ని కేటాయించారు. మైసూర్ సెంటర్కు చెందిన కొందరు యువత కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 9.30 నిమిషాలకు సత్సంగం, బ్రేక్ఫాస్ట్ తరవాత LMOIS చెందిన విద్యార్థులతో మాస్టరుగారు చేసిన ప్రసంగాన్ని వినిపించటంతో సదస్సు ప్రారంభమయ్యింది. ఈ ప్రసంగం పై చర్చను సోదరి ప్రియా హెగ్డే నిర్వహించారు.

పాల్గొన్నవారిని రెండు గ్రూప్ లుగా విభజించి ఒక బంగళాదుంపను వారికి ఇచ్చి దాన్ని వారి స్నేహితునిగా భావించి గ్రూప్ కు పరిచయం చేయడానికి దాని చుట్టూ ఒక కథను అల్లవలసినదిగా వారిని కోరారు. ఇలా చేయడంతో ఆలోచన, సృజనాత్మకత అలానే హాస్యాస్పదమైన కథలు వెలికి వచ్చాయి. వాటిలో ప్రాపంచికంతో పాటు ఆధ్యాత్మికమైనవి కూడా ఉన్నాయి. బ్రేక్ తరువాత "పిక్ అండ్ స్పీక్" అంశంలో ప్రతీ ఒక్కరికీ మాస్టరుగారి వాక్యాలను ఇచ్చి వాటిపై రెండు నిముషాలసేపు మాట్లాడవలసినదిగా కోరారు. తరువాత సోదరి అనన్య నిర్వహించిన జనరల్ నాలెడ్జ్ పై ఒక క్విజ్ కార్యక్రమం కోసం గ్రూప్ లు అన్నీ టీం లుగా విభజింపబడ్డారు

మొత్తానికి కార్యక్రమం చిన్నదిగా, ప్రత్యేకంగా ఉండి ప్రతీ ఒక్కరూ ఆత్మావలోకన చేసుకుని, అందరితో పంచుకోవడమే కాకుండా తోటి సోదర సోదర్లను గురించి తెలుసుకోడానికికూడా అవకాశాన్ని కలిగించే విధంగా ప్రభావవంతంగా ఉజీది.




## చిత్రలేఖనం, భిల్వారా, రాజస్థాన్

వేసవి సెలవులలో ఎనిమిది నుండి పదహారు సంవత్సరాల వయస్సుకల పిల్లలకు 'ప్రకృతి' అంశాన్ని ఎంచుకుని ఒక డ్రాయింగ్ కార్యక్రమాన్ని, అలానే పద్దెనిమిది నుండి ముప్పై సంవత్సరాల వయస్సు గల వారికి ' ఆశించుట ' అంశం పై మరో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫలితాలను జూలై 8న ప్రకటించి ధ్యానమందిరంలో ఆ చిత్రాలను అన్నింటినీ ప్రదర్శించారు. వాటిలో ఒక చిత్రపటం అందరినీ ఆకర్షించింది. ఒక పిల్లవాడు, గ్రామీణుడు, పట్టణవాసి, ప్రకృతిని గమనించేతీరులోని వైవిధ్యాన్ని చిత్రీకరించారిచటం అందరిని ఆకట్టుకుంది.

## యువత కార్యక్రమం, కలకత్తా, వెస్ట్ బెంగాల్

కోల్కత్తా ఆశ్రమంలో 18 – 35 సంవత్సరాల మధ్య వయస్సుకల అభ్యాసీలు ఉండగా, వారిలో కేవలం 15 – 20 మంది మాత్రమే ఆదివారం సత్సంగానికి హాజరవుతూ, ఆశ్రమ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడాన్ని గమనించడం జరిగింది. వారందరినీ సమూహపరచి మిషన్ కార్యక్రమాలలో పాల్గొనే విధంగా ఉత్తేజపరచడానికి కొందరు అభ్యాసీలు నిర్ణయించుకుని ఆ దిశగా చర్యలు చేపట్టారు.

గ్రూప్ డాటా బేస్, ప్రతీ వారం సత్సంగం తరవాత బుక్ రీడింగ్ సెషన్స్, క్రికెట్ వంటి ఔట్ డోర్ యాక్టివిటీస్ వంటి అనేకమైన సలహాలు సూచనలు చేసుకున్నారు. అభ్యాసీలు తమకు తాముగా పేర్లను నమోదు చేసుకునే వీలు కలిగిస్తూ మూడు ఆదివారాలు వరసగా యూత్ బూత్ ఒకదానిని ఏర్పాటు చేయడం జరిగింది.

ఈతరవాత దాన్ననుసరిస్తూ జులై 2012 నుండి ప్రతీ ఆదివారం రెండు గంటల ఇన్ఫార్మల్ సెషన్స్ను ఏర్పాటు చేశారు. ఈ సదస్సులు సాధన లోని కీలక అంశాలపై చర్చలు జరిగే విధంగా ముఖాముఖిగా జరిగాయి. ఇవి అభ్యాసీలు తమ లో కలుగుతున్న మార్పులను పరిశీలిస్తూ తమ అనుభవాలను పంచుకుంటూ, మాస్టర్ గారిచ్చిన వివిధ ప్రసంగాలను గ్రూప్ రీడింగ్తో పాటూ ఆత్మావలోకనం చేసుకోసాగారు. మాస్టర్ గారి మార్గదర్శకంలో ఈ బృందం వారు మరింత ముందుకు కొనసాగాలని ఆశిద్దాం.



# ఢిల్లీ జోనల్ ఆశ్రమం

# కాంతి కేంద్రం





ఢిల్లీలో, నగరం మధ్యలో ఆర్.కె.పురం లో మన ఆశ్రమం ఉంది, మరొక ఆశ్రమం ఢిలీ–హర్యానా సరిహద్దుల్లో ఉంది, దాన్ని గుర్గావ్ ఆశ్రమం అంటారు. ఇది అంతర్జాతీయ విమానాశ్రయం నుండి 12 కి.మీ.ల దూరంలోనూ, స్థానిక విమానాశ్రయం నుండి 15 కి.మీ.ల దూరంలోనూ ఉంది.

ఆరున్నర ఎకరాల ఆశ్రమాన్ని మాస్టరుగారు జూన్ 15, 2001 న ప్రారంభించడం జరిగింది. ఇక్కడి ధ్యానమందిరంలో సుమారు 2000 అభ్యాసీలు కూర్చోగలుగుతారు. మొట్టమొదటిలో పాత మణపాక్కం ఆశ్రమమ్లోని మెడిటేషన్ హాల్ యొక్క ఆస్బెస్టాస్ రేకులను, ఇనుము స్తంభాలను పైకప్పుకు వాడటం జరిగింది. కాని నవీకరణ ప్రక్రియలో, ఆస్బెస్టాస్ రేకులకు బదులుగా మెటల్ షీట్లను వాడటం జరిగింది. మెడిటేషన్ హాలును ఇరుపైపులా 'బే' లు వచ్చేలా కొంచెం పెద్దది చేసారు. ఎండాకాలంలో వేడిమి ఎక్కువగా ఉన్నప్పుడు, పైకప్పును తడిపేలా నీళ్ళ స్ప్రింక్లర్లను అదనంగా అమర్చాఅరు. పైకప్పును లోపలి నుండి ఇన్సులేట్ చేసారు. దీనితో మెడిటేషన్ హాల్లో వేడిమి చాలా వరకూ తగ్గిపోయింది.

మాస్టర్‌గారి కార్యాలయం ఒక ప్రక్కన ఉంటుంది, ఎదురుగా పచ్చని లాన్స్ ఉంటాయి. ఇక్కడికి వచ్చినప్పుడల్లా ఆయన ఇక్కడ కూర్చుంటూ ఉంటారు. ఏప్రిల్ 28, 2008 న మాస్టరు ఈ నూతన నిర్మాణాన్ని ప్రారంభించి, ముందుపైపున రెండు మొక్కలను కూడా నాటాఅరు. ఆయన ద్రోణాచార్యుని విగ్రహం కూడా ప్రతిష్ఠించారు, ఆయన పేరు నుండే ఈ ప్రదేశానికి గుర్గావ్ అని పేరొచ్చింది (గురు + గావ్).

ఆశ్రమములోని ఒక మూల పెద్ద కిచెన్ ఉంది, దానిలోనే ఒక భాగం క్యాంటీనులా వినియోగిస్తారు. ఒక ఆధునిక టాయిలెట్ బ్లాకు, ఎప్పుడైనా ఏదైనా ఉత్సవం జరిఉపుకున్నప్పుడు అవసరమైతే మరిన్ని టాయిలెట్ల కోసం స్థలాన్ని కూడా విడిచిపెట్టడం జరిగింది. ఆశ్రమానికి తగినంత పార్కింగ్ స్థలము కూడా ఉంది. చిల్డ్రన్స్ సెంటరు, బుక్ స్టాల్, రెండూ మెయిన్ గేటు వద్ద ఉన్నాయి. పిల్లలకు ఆడుకునే స్థలము బయట ఏర్పాటు చేసారు. ఆశ్రమంలో సగానికి పైగా ఆర్గేనిక్ వ్యవసాయానికి వినియోగిస్తారు, చాలా రకాల కూరగాయలను పండిస్తారు. నలుగురు తోటమాలులు, ఒక కేర్ టేకర్ తమ కుటుంబాలతో సహా ఆశ్రమంలో నివసిస్తారు. చుట్టు ప్రక్కల కేంద్రాలకు మిషన్ ప్రచురణలు వితరణ చేసే కేంద్రం కూడా ఇదే. ప్రతీ నెల మొదటి ఆదివారం నాడు, ఇక్కడ పూర్తి రోజు కార్యక్రమం జరుగుతుంది.

మే 31, 2009 న ఆశ్రమములో సత్సంగ్ నిర్వహించిన తరువాత మాస్టరుగారు, విశ్వవ్యాప్తంగా సత్సంగ్ సమయాలను ఉదయం 7.30 గం.లకు జరగాలని మార్చడం జరిగింది. మాస్టరు మానవ జీవితం యొక్క ప్రయోజనాన్ని గురించి మాట్లాడుతూ, "మనం జీవితములో చేసే ప్రతీదీ కూడా – శ్వాస పీల్చుకోవడం, తినడం–త్రాగడం, పని చేయడం, విశ్రాంతి తీసుకోవడం, నిద్రపోవడం – ఇవన్నీ కూడా కేవలం జీవించడానికి మాత్రమే అన్న ఈ నియమానికి కట్టుబడి ఉండాలని ఈరోజున మీ అందరి ఎరుకలోకి తిరిగి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాను. ఈ జీవించడం కూడా ఒక్క ప్రయోజనం కోసమే, అంటే మానవ స్థాయి నుండి మనం అనుకునే దివ్య స్థాయికి పరిణతి చెందడమే."









**To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**

© 2011 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.